### స్పోర్ట్స్ హాస్టల్‌కు ఎంపిక:

ఆర్మూర్, జూన్ 18 (న్యూస్‌టుడే): ఆర్మూర్‌లోని విజయ్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి రమేశ్ బాబు అథ్లెటిక్స్‌లో స్పోర్ట్స్ హాస్టల్‌కు ఎంపికైనాడని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ కె. శాంతి ఒక ప్రకటనలో తెలిపారు. రమేశ్‌బాబు విజయవాడలో నిర్వహించిన ట్రయల్స్‌లో ఎన్నికై, దక్షిణ భారత స్థాయిలో బెంగుళూరులో నిర్వహించిన సెలక్షన్‌లో విశేష ప్రతిభ కనబరచి నిజామాబాద్ రాజారాం స్టేడియం స్పోర్ట్స్ హాస్టల్‌లో ప్రవేశం పొందాడని ఆమె తెలిపారు.

**తేదీ : 19-6-1996.**

**4/96**

### స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక :

ఆర్మూర్, జూన్ 19 (ప్రభాతవార్త): గత విద్యా సంవత్సరం స్పోర్ట్స్ హాస్టల్ స్కీమ్ కింద విజయ వాడలో నిర్వహించిన ట్రయల్స్‌లో ఎన్నికైన తమ పాఠశాల విద్యార్థి ఒ. రమేష్ బాబు అథ్లెటిక్స్‌లో స్పోర్ట్స్ హాస్టల్‌లో సీటు పొందాడని విజయ్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు.

**వార్త**

**తేదీ: 20-6-1996**

**5/96**

### వ్యాసరచన, వక్తృత్వంలో విజేతలు:

జక్రాన్‌పల్లి, ఆగస్టు 5 (న్యూస్‌టుడే): రాష్ట్రఅటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవం సందర్భంగా నిర్వ హిం చిన జిల్లాస్థాయి వ్యాసరచన, వక్తృ త్వపోటీలలో ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రెండింటిలో ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నట్లు ఆ పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి తెలిపారు. వ్యాసరచన పోటీలో ఎనిమిదవ తరగతి చదువుతున్న అనిత మొదటి బహుమతి గెలుచుకోగా, తొమ్మిదోతరగతి చదువుతున్న యస్. సునిత, ద్వితీయ బహుమతిని, వక్తృత్వపోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థినీ యం. శిల్ప ప్రథమ బహుమతి, పదో తరగతి విద్యార్థి ద్వితీయ బహుమతిని గెలుచుకున్నట్టు తెలిపారు. ఆర్మూర్‌లో జరిగిన అంతర్‌జిల్లా హాకీటోర్నమెంట్‌లో తమ పాఠశాల మార్చ్‌పాస్ట్‌కి ప్రథమ బహుమతి లభించినట్లు ఆయన తెలిపారు.

**తేదీ: 06-08-1996**

**8/96**



హాయ్ !

### సైన్స్ విజ్ఞాన్‌లో రాణించిన శిల్ప

ఆర్మూర్, ఆగస్టు 21 (ప్రభాతవార్త): స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా సైన్స్ విజ్ఞానం కేంద్రం వారు నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని యం. శిల్ప ప్రథమ బహుమతిని కైవసం చేసుకుందని పాఠశాల అడ్మిన్స్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్రమంత్రి బాబూఖాన్ చేతుల మీదుగా శిల్ప బహుమతిని అందుకుందని ఆయన తెలిపారు.

**వార్త**

**తేదీ : 22-08-1996**

**9/96**

### ఆర్మూర్ జోనల్ క్రీడల్లో విజేతలు వీరే:

ఆర్మూర్, ఆగస్టు 29 (న్యూస్‌టుడే): మూడు రోజుల పాటు ఆర్మూర్‌లో నిర్వహించిన ఆర్మూర్ జోనల్ క్రీడోత్సవాల్లో ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి అత్యధిక బహూ మతులు గెలుచుకున్నారు.

కబడ్డీ బాలికల సీనియర్ విభాగంలో విజయ్ పబ్లిక్ స్కూల్ జట్టు ప్రథమస్థానం సాధించింది. బాలికల సీనియర్ విభాగంలో ఖోఖో లోనూ ఈ స్కూల్ విద్యార్థుల జట్టు ప్రథమ బహుమతి సాధించింది. బాలికల విభాగంలో ఈ స్కూలు విద్యార్థుల జట్టు మొదటి బహుమతిని గెలుచుకుంది. బాలికల సీనియర్ విభాగం 800 మీటర్ల పరుగుపందెంలో విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని కె. శ్వేత ప్రథమ స్థానం సాధించింది. హాకీ బాలుర విభాగంలోనూ, బాలికల విభాగం లోనూ, బాస్కెట్ బాల్ బాలుర విభాగంలోనూ ఈ పాఠశాల విద్యార్థుల జట్లు ద్వితీయ స్థానాలుసాధించాయి.

**తేదీ : 30-8-1996**

**10/96**

### 3వ తరగతి నుండి 'లా' కళాశాల వరకు ఎదిగిన 'విజయ్ పబ్లిక్ స్కూల్'

ఆర్మూర్ పట్టణంలో 1980 సంవత్సరంలో 1వ తరగతి నుండి 3వ తరగతితో ప్రారంభమైన విజయ్ పబ్లిక్ స్కూల్ అనతికాలంలోనే అన ల్పమైన ఫలితాలను సాధిస్తూ 1991 లో పదవ తరగతి వరకు ఎదిగింది. నిజామాబాద్ పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో ప్రశాంత వాతావర ణంలో ఇంగ్లీషు మీడియంలో తాము చక్కటి విద్యను అందిస్తున్నామని ఆ సంస్థ కరస్పాం డెంట్ శ్రీమతి అమృత లత అన్నారు. ప్రజాశక్తి తో మాట్లాడుతూ విద్యారంగంపై తనకు గల మక్కువతో సేవచేయాలన్న తలంపుతో తన ప్రభుత్వ ఉపా ధ్యాయ పదవిని వదులుకొని ప్రస్తుతం స్కూల్ ద్వారా నిరుద్యోగులకు జీవనభృతి కల్పి స్తున్నామన్నారు. మద్రాస్, కేరళ, హైదరాబాద్‌ల నుండి సుశిక్షితులైన బోధకులను రప్పించి విద్యాబోధనలతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో కూడా శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. మేనేజ్‌మెంట్, ఉపాధ్యా యుల కృషి, దీక్ష వల్ల తమ స్కూల్ లో పిల్లలకు అన్ని రకాల స్కాలర్‌షిప్‌లు, సదుపాయాలు కల్పి స్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 10వ తరగతిలో 95 శాతం ఫలితాలు సాధిస్తున్నట్లు ఆమె తెలిపారు. విశాలమైన పాఠశాలలో ఆధునిక సౌకర్యాలతో విద్యా ర్థులకు ఆధునిక కంప్యూటర్ పరికరాలతో విద్యను అంది స్తున్నామని ఆమె వివరించారు. ప్రతిభగల నిరుపేద, మధ్యతరగతి కుటుంబీకుల పిల్లలకు 5 శాతం రాయితీ అంది స్తున్నామని, ప్రతిరోజూ ఏడవ తరగతి, పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకుంటామని ఆమె వివరించారు. దూరప్రాంతాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఉందని శ్రీమతి అమృత లత చెప్పారు.

**ప్రజాశక్తి:**
**24-6-1996**

**6/96**

### ఆర్మూర్ విద్యార్థులకు బహుమతులు:

ఆర్మూర్, ఆగస్టు 15 (న్యూస్‌టుడే): రాష్ట్ర అటవీశాఖ అధికారులు వనమహో త్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో ఆర్మూర్‌లోని విజయ్ పబ్లీక్ స్కూల్ విద్యార్థులయిన అనిత, యస్. సునిత, ప్రథమ, ద్వితీయ బహుమతులు, వక్తత్వ పోటీలో ఎం. శిల్ప, క్రాంతి కుమార్, ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారని ఆ పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

**తేదీ: 6-8-1996**

**7/96**

### విద్యార్థులకు బహుమతులు :

ఆర్మూర్ రూరల్, సెప్టెంబర్ 23 (న్యూస్‌టుడే): జిల్లా గ్రామీణ సైన్స్ సెంటర్ ఆద్వర్యంలో ఆర్మూర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 19న నిర్వహించిన సైన్స్ పోటీలలో మామిడిపల్లిలోని విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మొదటి బహుమతులు గెల్చుకున్నారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి తెలిపారు. 'ఓజోన్‌పొర' అనే అంశంపై ఎం. శిల్ప, స్వప్న, ఎల్. పవన్ కుమార్ లకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు వచ్చాయని చెప్పారు. వ్యాసరచన పోటీలలో ఎం.స్రవంతి ప్రథమ బహు మతి సంచయిక కార్య క్ర మంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో స్వప్న తృతీయ బహుమతి, జిల్లా స్థాయిలో నిర్వహించిన సెమినార్ ఎం. శిల్ప తృతీయ బహుమతి గెలుచుకున్నా రని ఆయన చెప్పారు.

**తేదీ : 24-9-1996**

**11/96**

**'యాల్ల' పిల్లలకు ఉచిత విద్య వసతి :**

ఆర్మూర్, నవంబర్ 5 (ప్రభాతవార్త): ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఆర్మూర్ మండలాధ్యక్షుడు యాల్ల రాములు దంపతులు దుర్మరణం పాలవడంతో అనాథలయిన ముగ్గురు పిల్లలను ఆదుకోవడానికి చాలమంది ఆసక్తి కనబరుస్తున్నారు యాల్ల రాములు దంపతుల ఇద్దరు కూతుళ్ళు తార, రేవతి, కొడుకు నరేందర్ లకు ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు ఉచిత విద్య, హాస్టల్ సౌకర్యం కల్పిస్తామని ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ అమృతలత తనతో చెప్పారని రాములు సన్నిహితులైన డాక్టర్ పి.బి. కృష్ణ తెలిపారు. అమృతలతకు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు.

**వార్త**

**తేదీ: 6-11 -1996**

19/96

**రాష్ట్రస్థాయి కి ఎంపికైన విద్యార్థులు:**

ఆర్మూర్, నవంబర్ 10, నవంబర్ 6న నిజామాబాద్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఆర్మూర్ పట్టణంలోని విజయ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన యం. వినోద్ (10వ) 400మీ॥, 1500మీ॥ పరుగు పందానికి గాను రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాస్థాయి గ్రామీణ వాలీబాల్ పోటీలు ఆర్మూర్‌లో నిర్వహించబడగా బాలికల పోటీలలో విజయ్ పబ్లిక్ స్కూల్ ద్వితీయ స్థానంలో వచ్చింది. అందులో ఇద్దరు విద్యార్థులు రజితాదీప్తి, పి. ఇంద్రాణి నిజామాబాద్ తరపున రాష్ట్రస్థాయి గ్రామీణ పోటీలకు ఎంపికై నారు. బాలుర విభాగంలో మొహినొద్దిన్ ఎంపికైనాడు. జిల్లాస్థాయి ఖో-ఖో పోటీలలో ప్రశాంత్, సుమలతలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

జిల్లానుంచి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలో పాఠశాల నుంచి ఓ. రమేశ్ బాబు, ఎం.ఎ అశ్వక్, ఆర్. కిశోర్‌లు ఎంపికైనారు. ఎన్.ఎస్.టి.సి, ఎస్.పి.డి.ఎ జిల్లాస్థాయి స్పోర్ట్స్ హాస్టల్‌కు జిల్లాతరపున విజయ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన ఆయేషసిద్ధికి, ఆర్. కిషోర్, ఓ. రమేశ్ బాబు ఎం. ఎ. అశ్వక్ ఎంపికైనారు. వీరు నవంబర్ 6నుంచి నవంబర్ 9వరకు జరగుతున్న తుది (ఫైనల్) ఎంపికలో పాల్గొనడానికి విజయవాడకు వెళ్ళారు.

**పొద్దు**

**తేదీ: 10-11-1996**

23/96



ఇప్పుడేం చేయాలబ్బా ?

**యాల్ల పిల్లల బాధ్యత స్వీకరించిన విజయ్ పబ్లిక్ స్కూల్:**

ఆర్మూర్, నవంబర్ 5 (ప్రభాతవార్త): పుట్టపర్తి సత్య సాయిబాబా దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్మూర్ మండల పరిషత్ అధ్యక్షుడు యాల్ల రాములు దంపతులు మృతి చెందడం వల్ల అనాథలయిన ముగ్గురు పిల్లలకు విద్యాదానంతో పాటు పోషణ బాధ్యతను స్వీకరించేందుకు ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు అమృతలత ముందుకు వచ్చారు. ప్రస్తుతం విజయ్ పబ్లిక్ స్కూల్‌లోని యాల్ల రాములు కుమారుడు నరేందర్ 5వ తరగతి, చిన్న కూతురు రేవతి 7వ తరగతి చదువుతున్నారు. అమృతలతకు జడ్.పి.టి.సి సభ్యురాలు ఆశాలత, ప్రముఖ న్యాయవాది సదాన ఒదం, వ్యాపారవేత్త చెన్న గంగాధర్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

**వార్త**

**తేదీ: 6-11 -1996**

20/96

**(కల్చరల్ కంట్రిబ్యూటర్)**

నిజామాబాద్ నవంబర్ 14 (న్యూస్ టుడే): బాలల దినోత్సవం సంద ర్భంగా స్థానిక ఆకాశవాణి ఎఫ్.ఎం. కేంద్రం, బాల భవన్ సౌజన్యంతో బుధవారం రాత్రి బాలభవన్‌లో నిర్వహించిన 'అల్లరి పందిరి' కార్యక్రమాల్ని పట్టణవాసుల్ని విశేషంగా అలరించాయి.........

ఇబ్బంది కలిగించే సినిమా పేర్లతో హాస్యపు జల్లు కురిపిస్తూ... వినసొంపుగా ఉండే పేర్లు పెట్టాలనే సందేశంతో ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ చిన్నారులు పకపకలతో కడుపుబ్బ నవ్వించారు.

**తేదీ : 15-11-1996**

24./96

**రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక:**

ఆర్మూర్, నవంబర్ 11 (న్యూస్‌టుడే): ఆర్మూర్‌లోని విజయ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి ఎం. వినోద్, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడని ఆ స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

6వ తేదీన నిజామాబాద్‌లోజరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొన్న వినోద్ రాష్ట్రస్థాయి 400 మీటర్లు, 1500 మీటర్ల పరుగుపందాలకు ఎంపికయ్యాడని ఆయన తెలిపారు. జిల్లాస్థాయి గ్రామీణ వాలీబాల్ పోటీలలో తమ స్కూల్ విద్యార్థులు జట్టు రన్నర్స్‌గా వచ్చారని వారిలో రజిత దీప్తి, పి. ఇంద్రాణి జిల్లాతరపున రాష్ట్రస్థాయి గ్రామీణ పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. బాలుర విభాగంలో మొహి నుద్దీన్ ఎంపికయ్యాడన్నారు. అలాగే ఖోఖో పాటీలకు ప్రశాంత్, సుమ లతలు, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ స్కూలుకు జిల్లా తరపున పంపే పదిమంది విద్యార్థు లలో తమ స్కూల్‌కు చెందిన రమేశ్‌బాబు, ఎం.ఎ. అశ్వక్, ఆర్. కిషోర్‌లు, జిల్లాస్థాయి స్పోర్ట్స్ హాస్టల్‌కు అయేషా సిద్దిఖీ, ఆర్. కిషోర్, ఒ. రమేశ్ బాబు, ఎం.ఎ. అశ్వఖ్‌లు ఎంపికయ్యారని ఆయన తెలిపారు.

**తేదీ: 12-11-1996**

21/96



ఏంటదీ !?

**ఆర్మూర్‌లో పలువురి విరాళాలు:**

ఆర్మూర్, డిసెంబర్ 1 (న్యూస్‌టుడే): కోనసీమ తుఫాను బాధితులను ఆదుకోవడానికి విరాళా లిచ్చి సహకరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణ చేసిన విజ్ఞప్తికి స్పందించిన పలు వురు ముందుకొచ్చి విరాళాలు ఇస్తున్నారు.

ఎమ్మెల్యే అన్నపూర్ణ నేతృత్వంలో ఆర్మూర్ ప్రాంతంలోని ఏడు మండలాలో ప్రత్యేకంగా కమిటీలు వేసుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు విరాళాలు సేకరిస్తున్నారు. శుక్రవారం నాటికి ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్‌వారు 4,500/- రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే అన్నపూర్ణ ద్వారా ముఖ్యమంత్రికి అందజేయవల్సిందిగా కోరుతూ డి.డిలను అందజేశారు.

**తేదీ: 2-12-1996**

25/96

**ఆకట్టుకున్న స్పోర్ట్స్ ఫోటో ఎగ్జిబిషన్:**

నిజామాబాద్ స్పోర్ట్స్, నవంబర్ 11 (ప్రభాత వార్త): ఇక్కడి నాగారం స్టేడియంలో జరుగనున్న వాలీబాల్‌పోటీల సందర్భంగా ఏర్పాటయిన స్టాల్స్‌లో స్పోర్ట్స్ ఎగ్జిబిషన్ స్టాల్ పలువురిని ఆకట్టుకుంది. రాష్ట్రంలోనే మొదటిసారి క్రీడలకు సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్ ను తయారుచేసి జిల్లా పవర్ బిల్డింగ్ సంఘం సెక్రెటరీ డి. సాయిలు ను జిల్లా కలెక్టర్ అభయ్‌త్రిపాఠి, రాష్ట్ర ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్. వెంకట్‌రాంరెడ్డి, కన్వీనర్ కె. నర్సయ్యలు అభినందించారు. రాష్ట్రక్రీడల మంత్రి ఏ. మాధవ రెడ్డితోపాటు జిల్లా ఎమ్మెల్యేలు క్రీడా ప్రతినిధులను ఈ స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది............

క్రీడల ప్రారంభోత్సవంలో భాగంగా ఏర్పాట యిన మార్చ్‌పాస్ట్‌లో ఆర్మూర్ విజయ్‌పబ్లిక్ స్కూల్‌కు చెందిన చిన్నారులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

**వార్త**

**తేదీ 12-11-1996**

22/96



**6న కేంద్ర మంత్రి వేణుగోపాలా చారి రాక:**

ఆర్మూర్, డిసెంబర్ 3 (ప్రభాతవార్త): కేంద్ర విద్యుత్ శాఖమంత్రి వేణుగోపాలా చారి 6న సాయంత్రం 4 గంటలకు ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొంటున్నా రని స్కూల్ వ్యవస్థాపకు రాలు అమృత లత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు డి. శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, ప్రముఖ న్యూరాలజిస్ట్ దైవజ్ఞశర్మ పాల్గొంటారని తెలిపారు.

**వార్త**

**తేదీ: 4-12-1996**

**26/96**

**XVIII TALENT SHOW**
**(6-12-1996)**

*Venue:*
*VHS, Armoor*

| | | |
|---|---|---|
| Chief Guest | : | **Sri Dr. S. VENU GOPALALA CHARY** *(Hon'ble Minister for power)* |
| Presided by | : | **Sri S. SANTOSH REDDY** |
| Guest of Honour | : | **Sri DYVAGNA SHARMA** *(Numerologist)* |



***Presentation of 'SAVAL HANMANTHA REDDY MEMORIAL' Trophy to the Best Student, 1996-97***



***Sri Dyvagna Sharma** (Numerologist), **Sri Dr. S. Venu Gopalala Chary** (Hon'ble Minister for power), **Sri S. Santosh Reddy***

**అమృతలతకు 'ఆదర్శ వనిత ' అవార్డు**

నిజామాబాద్ అర్బన్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త): భరతముని ఆర్ట్స్ అకాడమీ మదన్‌పల్లి, చిత్తూర్ జిల్లావారు నిర్వహించే 'ఆదర్శవనిత' పురస్కారానికై 'విజయ్ పబ్లిక్ స్కూల్' సెక్రటరీ శ్రీమతి అమృత లత ఎంపికయ్యారని భరతముని ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు ముని కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

**వార్త**

**తేదీ: 07-12-1996**

**27/96**



దొంగా !
నువ్విక్కడున్నావా ?

**'ఆదర్శ వనిత' అవార్డుకు అమృతలత ఎంపిక:**

సుభాష్‌నగర్ డిసెంబర్ - 7 (న్యూస్ టుడే): చిత్తూరు జిల్లా భరతముని ఆర్ట్స్ అకాడమీ వారు అందచేసే ఆదర్శ వనిత పురస్కారానికి విజయ పబ్లిక్ స్కూల్ సెక్రెటరీ, స్థానిక దిన పత్రిక ఎడిటర్ అమృతలత ఎంపికయ్యారు. ఈ నెల 8న చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలోగల భరత ముని ఆర్ట్స్ అకాడమీ వారు ఆమెకు ఈ పురస్కారాన్ని అందచేస్తున్నారు. దుముకు రాళ్ళ జలపాతంలో నిర్వహించే ఓ సదస్సులో ఈ పురస్కారాన్ని అంద జేయనున్నట్లు అ అకాడమీ వ్యవ స్థాప కులు శ్రీముని కృష్ణారెడ్డి తెలిపారు. విద్యా పత్రికా రంగాల్లో అందిస్తున్న సేవలకు గాను అమృతలతకు ఈ అవార్డును బహూకరించనున్నట్లు వివరించారు.

**తేదీ: 8-12-1996**

**29/96**

**కరాటే పోటీలలో ప్రతిభ:**

ఆర్మూర్, డిసెంబర్ 20 (న్యూస్‌టుడే): టైగర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటేపోటీలలో ఆర్మూర్ నుంచి కరాటేమాస్టర్ జి. భోజన్న (విక్రం) ఆధ్వర్యంలో పాల్గొన్న బాల బాలికలు ప్రతిభ చూపి పలు పతకాలు గెలుచుకు న్నారు. కటాస్ విభాగంలో విజయ్ పబ్లిక్ స్కూల్ లో నాలుగో తరగతి చదువుతున్న ఎనిమిది సంవత్సరాల బాలుడు జి. మురుగన్ బంగారు పతకాన్ని గెలుచుకు న్నాడు.....

**తేదీ: 21-12-1996**

**30/96**

## ప్రైవేట్ విద్యాలయాల పనితీరు భేష్

ఆర్మూర్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త) విద్యా ప్రమాణాలను పెంచడానికి ప్రైవేట్ విద్యాసంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ వేణుగోపాలచారి అన్నారు. ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ 18వ వార్షికోత్సవ కార్యక్రమానికి వేణుగోపాలచారి ముఖ్య అతిథిగా హాజరుకాగా మాజీ మంత్రి సంతోష్‌రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. క్రమశిక్షణతో విద్యాబోధన చేస్తూ విద్యార్థులను భావిపౌరులుగా తీర్చిదిద్దు తున్న విజయ్ పబ్లిక్ స్కూల్ యాజమా న్యంను మంత్రి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలకంటే మెరుగైన విద్యా బోధన చేయ డంలో ప్రైవేట్ విద్యాలయాలు తెలంగాణ జిల్లాలోని నిజామా బాద్, కరీంనగర్ ముందంజలో ఉన్నా యని ఆయన చెప్పారు......... కార్యక్ర మంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి మాట్లా డుతూ విద్యా రంగంను వ్యాపారపరంగా చూడకుండా మంచి విద్యా బోధన చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకురాలు అమృతలత, వ్యాపార వేత్త రాజిరెడ్డి, స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వార్త**

**తేదీ: 7-12-1996**

**28/96**




*Smt. Amrutha Latha, Promoter, receiving Doyen Award from Sri. Venu Gopala Chary, Hon'ble Minister for power, Govt. of India for her outstanding services in the field of education. The award was announced by the Journalists' Federation of India.*

*About the promoter....*

She doesn't turn a Nelson eye to the problems of others.

**- V. AMRUTHA REDDY,** B.Sc.



**స్పోర్ట్స్ స్కూలుకు ఎంపిక పూర్తి:**
(స్పోర్ట్స్ కంట్రిబ్యూటర్)
నిజామాబాద్, జనవరి 1 (న్యూస్‌టుడే): మినీ స్టేడియంలో ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించిన స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పూర్త యిందని జిల్లా అథ్లెటిక్స్ కోచ్ శివరాం ప్రసాద్ చెప్పారు. రెండు రోజులపాటు కొనసాగిన ఎంపిక కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. నిజామాబాద్ నుంచి మొత్తం 9 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి స్పోర్ట్స్‌కు ఎంపికై నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యా ర్థుల జాబితాను ప్రకటించారు. విజయ్ పబ్లిక్ స్కూల్ (ఆర్మూర్) నుంచి డి. సుమన్, ఎన్. మోహన్ ........ ఎంపిక య్యారు.

**తేదీ: 2-1-1997**

1/97

**ఎ.పి. స్పోర్ట్స్ స్కూలుకు ఎంపిక:**
ఆర్మూర్, మార్చి 14 (స్టాఫ్‌న్యూస్): ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూలులో నాలుగవ తరగతి చదువుతున్న మోహన్ క్రీడలలో రాణించి సికింద్రాబాద్‌లోని ఎ.పి స్పోర్ట్స్ స్కూలుకు ఎంపికై నట్టు విజయ్ పబ్లిక్ స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి నుంచి మోహన్‌కు ఆటలలో వున్న ఆసక్తిని గమనించిన పి.ఇ.టి విద్యాసాగర్ రెడ్డి శిక్షణ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఏ.పి. స్పోర్ట్స్ స్కూలుకు ఎంపికైన మోహన్‌ని పాఠశాల వ్యవస్థా పకురాలు అమృతలత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

**ఆంధ్రజ్యోతి**
**తేదీ: 15-3-1997**

5/97

**స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన విద్యార్థి**
ఆర్మూర్ మార్చి 18 (ప్రభాతవార్త): ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన నాల్గవ తరగతి విద్యార్థి మోహన్ సికింద్రా బాద్‌లోని ఎ.పి. స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక య్యారని ఆ స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన మోహన్ రాష్ట్రస్థాయిలో జరిగిన స్పోర్ట్ పోటీలలో ఎంపిక కావడం పట్ల పి.ఇ.టి విద్యాసాగర్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తంచేశారు.

**వార్త**
**తేదీ: 19-3-1997.**

7/97



నేనొస్తా.. మీతో !



హాయ్ ! హాయ్ !
నన్నెత్తుకోండోయ్!

**క్రీడాకారులు నైపుణ్యతను ప్రదర్శించాలి:**
ఆర్మూర్, ఏప్రిల్ 25 (ప్రభాతవార్త): క్రీడలలో నైపుణ్యతను ప్రదర్శించి విజయం కోసం శాయ శక్తులా కృషిచేయాలని ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు నిజామాబాద్ చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్‌రావు అన్నారు. ఆర్మూర్ లోని బాలుర హైస్కూల్ మైదా నంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఆధ్వ ర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి ఇంట ర్వల్ హాకీ టోర్న మెంట్‌లను శ్రీనాథరావు ప్రారం భోత్సవం చేశారు.................. ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు నిర్వ హించిన మార్చ్‌పాస్ట్‌ను సి.ఇ. శ్రీనాథ్ రావు తిలకిం చారు.

**వార్త**
**తేదీ: 26-4-1997.**

8/97

**ఆర్మూర్ విద్యార్థులకు బంగారు పతకాలు:**
ఆర్మూర్, జనవరి 15 (ప్రభాతవార్త): ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూలుకు చెందిన మురుగన్, గీత, పుష్ప, కరాటేలో తమ ప్రతిభను చూయించి బంగారు పతకాలు సాధించారని కరాటే మాస్టర్ డి. భోజన్న ఒక ప్రకటనలో తెలిపారు. కామా రెడ్డిలో ఈ నెల 11, 12 వ తేదీలలో జరిగిన ఒకినోవా కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు మాజీమంత్రి షబ్బీర్ అలీ బహు మతులను ప్రదానం చేశారని ఆయన చెప్పారు.

**వార్త**
**తేదీ: 16-1-1997**

2/97

**స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక:**
ఆర్మూర్ రూరల్, మార్చి 14 (న్యూస్ టుడే): ఆర్మూర్ మండలం మామి డిపల్లిలోని విజయ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి మోహన్ సికింద్రాబాద్‌లోని ఎ.పి. స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికయ్యారని ఆ స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె. సుదర్శన్ రెడ్డి తెలిపారు. పి.ఇ.టి విద్యాసాగర్ రెడ్డి శిక్షణ వల్ల ప్రతి సంవత్సరం తమ స్కూల్ నుంచి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికవుతున్నారని ఆయన చెప్పారు.

**తేదీ: 15-3-1997.**

6/97

**కరాటేలో చిచ్చిర పిడుగు మురుగన్:**
ఆర్మూర్, మే 14 (న్యూస్‌టుడే): తొమ్మిదేళ్ళ ప్రాయంలోనే కరాటేలో చిచ్చర పిడుగుగా పేరొంది వివిధ పోటీలలో అనేక పథకాలు సాధిస్తున్న ఆర్మూర్ నివాసి మురుగన్ అందర్నీ ఆశ్చర్య చకితుల్ని చేస్తున్నాడు. ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న జి. మురుగన్ కరాటే మాస్టర్ భోజన్న కుమారుడు. 1996 సంవత్సరం జనవరి నెలలో తాయిక్వాండో కరాటేలో శిక్షణ పొందడం ప్రారంభించిన మురుగన్ అనతి కాలంలోనే ప్రతిభను ప్రద ర్శించి పథకాలు సాధించి అందరి మన్ననలను పొందాడు. గత ఏడాది ఫిబ్రవరి 24,25 తేదీలలో నిజామాబాద్ జిల్లా తాయిక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకాన్ని సాధించాడు. డిసెంబర్ 14, 15 తేదీలలో జరిగిన టైగర్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలలో ఈ సంవత్సరం జనవరి 11, 12 తేదీలలో కామా రెడ్డిలో జరిగిన ఒకినోవా స్కూల్ జిల్లాస్థాయి ఛాంపియన్‌షిప్‌లో ఫిబ్రవరి 15, 16 తేదీలలో ఆర్మూర్ లో కరీంనగర్ జిల్లా తాయిక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో కటాస్ విభాగంలో బంగారు పథకాలు సాధించి మురుగన్ చిచ్చర పిడుగు అనిపించుకు న్నాడు. కరాటే మాస్టర్ భోజన్న తన కుమారుని ఆసక్తి గమనించి కరాటేలో చక్కని తర్ఫీదునిస్తూ ప్రతిభావంతుడిగా తీర్చి దిద్దుతున్నాడు.

**తేదీ: 15-5-1997**

9/97

**సైన్స్‌ఫేర్:**
విజయ్ పబ్లిక్ స్కూల్ ఆర్మూర్ విద్యా ర్థులు ప్రదర్శించిన మానవ గుండె నిర్మాణం, కప్ప శరీర భాగాల కోత, గుండె, రేడియో సిస్టం ద్వారా పనిచేయడం ఆలోచన రేకెత్తించింది. ఇదే పాఠశాల ప్రదర్శించిన 'ఇన్సులిన్ - మధుమేహ వ్యాధి వ్యాప్తి' నమూనాలు, 'పవర్ ట్రాన్స్‌మిషన్' ఆకట్టుకున్నాయి.

**తేదీ: 6-2-1997**

3/97




**కరాటేలో 4 బంగారు పతకాలు సాధించిన చిన్నారి :**
ఆర్మూర్ : ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త): చిన్నతనం నుండే కరాటే శిక్షణ పొందుతు న్న మురుగన్ తొమ్మిదేండ్ల చిరుప్రాయం లోనే వివిధ ప్రాంతాలలో నిర్వ హించ బడిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలను సాధించారు. ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్‌లో చదువు కుంటున్న మురుగన్ చిన్నతనంలోనే ప్రతిభ కనబ రుస్తూ 1996లో నిజామాబాద్ లోని ఇందూర్ మిడిల్ స్కూల్‌లో జరిగిన కరాటే పోటీలో వైట్ బెల్ట్‌తో బాటు గోల్డ్‌మెడల్‌ను కూడా సంపాదించాడు. గత ఏడాది డిసెంబర్ లో రెండవసారి గోల్డ్ మెడల్ సాధించాడు. 1997 జనవరిలో కామారెడ్డి లో నిర్వహించిన ఒకినోవా స్కూల్లో కరాటే పోటీల్లో మురుగన్ జిల్లా ఛాంపి యన్ షిప్ సాధించి గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. ఈనెల 15,16వ తేదీల్లో జరిగిన తైక్వాండో కరాటే పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చూపి, గ్రీన్‌బెల్ట్‌తోపాటు గోల్డ్ మెడల్ వశం చేసుకున్నాడు. కరాటేలో విశిష్ట ప్రతిభను చూపుతున్న ఈ బాలుణ్ణి స్థానిక నాయకులు ప్రశంసించారు.

**వార్త**
**తేదీ 21-2-1997**

4/97